ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

## థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్‌ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

### మాఫీ లభ్యత

కంప్రహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ

### NFOCUS సర్వీస్ కోడ్‌లు

**థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్**, 7286

### సర్వీస్ నిర్వచనం

థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ అనేది నివాసయోగ్యమైన, నిరంతరమైన సర్వీస్, కమ్యూనిటీలో అత్యల్ప నియంత్రిత స్థితి మరియు సర్వీసులకు మారడానికి అవసరమైన జీవన నైపుణ్యాలను సంపాదించడంలో ఇది పాల్గొనేవారికి సహాయపడుతుంది. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ తీవ్రమైన మానసిక అనారోగ్యం కలిగి, దానితో పాటు కలిగిన డెవలప్మెంటల్ డిజబిలిటీలతో జీవిస్తున్న పాల్గొనే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.

DDD ఎగ్జిక్యూటివ్ నాయకత్వంతో కలిసి DDD క్లినికల్ టీమ్ ఈ సర్వీస్ ఎలా సరైనది అనే విషయాన్ని నిర్ధారిస్తుంది.

### ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌లో ఇవి ఉంటాయి:

1. వ్యక్తిగత థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ ప్లానింగ్, అదే సమయంలో సంభవించే అనారోగ్య పరిస్థితులపై దృష్టి సారించడం వంటివి ఉంటాయి;
2. రోజువారి జీవన కార్యకలాపాలలో అనుకూల నైపుణ్యాలను బోధిస్తుంది:
   a. వ్యక్తిగత పరిశుభ్రత;
   b. ఇంటి పనులు;
   c. భోజనం తయారీ;
   d. కమ్యూనిటీ రవాణా వ్యవస్థ;
3. సామాజిక మరియు విరామ నైపుణ్యాల అభివృద్ధి; మరియు
4. పదార్థాల వినియోగంపై విద్య మరియు చికిత్సలు వంటి వ్యక్తి-కేంద్రీకృత చికిత్స మరియు థెరపీలు.

C. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ పర్యవేక్షించే మానసిక ఆరోగ్య వైద్యుడి నిర్దేశంలో అందించబడుతుంది. ఈ క్రింది వారు కూడా ఉంటారు:

1. బోర్డ్ నుండి సర్టిఫికేట్ పొందిన సైకియాట్రిస్ట్ మరియు
2. క్రింది వారిలో ఒకరు:

a. లైసెన్స్ కలిగిన స్వతంత్ర మానసిక వైద్య ప్రాక్టీషనర్ (LIMHP);
b. క్లినికల్ సైకాలజిస్ట్; లేదా
c. సైకియాట్రిక్ మానసిక ఆరోగ్యంలో నైపుణ్యం కలిగిన అడ్వాన్స్డ్ ప్రాక్టీస్ రిజిస్టర్డ్ నర్స్ (APRN).

D. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ ఒక హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు ఉంటాయి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

E. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌కు ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ అందుకునే పాల్గొనేవారు ఈ క్రింది సర్వీసులను అందుకోలేరు:

   a. అడల్ట్ డే;
   b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   c. చైల్డ్ డే హాబిలిటేషన్;
   d. కన్సల్టేటివ్ అసెస్మెంట్;
   e. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
   f. డే సపోర్ట్‌లు;
   g. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   h. ప్రీవొకేషనల్,
   i. తాత్కాలిక సంరక్షణ;
   j. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
   k. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్ లేదా
   l. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్.

2. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ అందుకునే పాల్గొనేవారు రెసిడెన్షియల్ హాబిలిటేషన్ సర్వీసులను అందుకోలేరు.
3. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను అందుకునే పాల్గొనేవారు ఇండిపెండెంట్ లివింగ్ లేదా సపోర్టెడ్ ఫ్యామిలీ లివింగ్ సర్వీసులను ఒకే రోజు అందుకోలేరు.
4. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌లో ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగం ఉండదు:

   a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాలలో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు; మరియు
   b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలు.

5. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ మెడిక్ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులకు ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ అవ్వకూడదు.

F. పాల్గొనేవారు క్రిటికల్ కేర్ కోసం ఆసుపత్రిలో చేరినప్పుడు థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను ఆసుపత్రిలో అందించవచ్చు.

1. పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి అవసరాలను తీర్చడానికి మరియు వారు తిరిగి ఇంటికి సజావుగా వెళ్ళడంలో సహాయపడటానికి మద్దతులు రూపొందించబడతాయి.
2. పాల్గొనేవారు తమ ప్రస్తుత స్వతంత్రత స్థాయిని నిర్వహించడంలో సహాయపడే బోధన నైపుణ్యాలు, అవసరమైన విధంగా ప్రవర్తన మద్దతును అందించడం, మరియు పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి చికిత్స మరియు రికవరీలో సహాయపడే రోజువారి జీవన కార్యకలాపాలలో మద్దతును అందించడం వంటివి మద్దతులలో ఉంటాయి.
3. మద్దతులలో ఆసుపత్రి సిబ్బంది నిర్వహించే ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు, చికిత్సలు, ప్రక్రియలు, ఔషధాలు అందించడం లేదా పద్ధతులు వంటివి ఉండవు.

4. ఈ సర్వీసును ఆసుపత్రిలో అందించినప్పుడు మరియు పాల్గొనేవారు ఆసుపత్రి నుండి బయటకు వచ్చిన్నపుడు ఈ వ్యక్తి-కేంద్రీకృత సర్వీస్ ప్రణాళిక నవీకరించబడుతుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. ఈ సర్వీస్‌ను అందించడానికి DDD ఆమోదించబడిన DD ఏజెన్సీ ప్రొవైడర్ థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను అందించవచ్చు. (DD ఏజెన్సీ ప్రొవైడర్‌లు అందరూ ఈ సర్వీస్‌ను అందించడానికి ఆమోదించబడరు.)

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ స్వీయ-నిర్దేశితం కాదు.

D. పాల్గొనేవారి బంధువు, కానీ సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే వారు థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఆమోదించబడిన DD ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే లభ్యమవుతుంది కాబట్టి, బంధువు ఈ ప్రొవైడర్‌లలో ఒకరి ఉద్యోగి అయ్యి ఉండాలి.

## రేట్లు

A. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.

B. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్, రోజువారి రేటు ప్రతిపదికన రీయింబర్స్ చేసే ఒక సమగ్రమైన నిరంతర సర్వీస్. ప్రొవైడర్ పాల్గొనేవారితో ఉండాలి, రోజువారి రేటును బిల్ చేయడానికి ప్రొవైడర్ హాబిలిటేషన్, మద్దతు, భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు మరియు పర్యవేక్షణల కలయికల సర్వీస్‌లను ఉదయం 12:00 - రాత్రి 11:59 వరకు 24-గంటల వ్యవధిలో కనీసం పది గంటలు అందించాలి.

C. రవాణా ఖర్చు:

1. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ రేటులో చేర్చబడుతుంది;
2. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ ప్రారంభమయ్యే చోటు వెళ్ళడానికి అవసరం అయ్యే రేటు చేర్చబడుతుంది; మరియు
3. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ పూర్తి అయ్యే చోటు నుండి తిరిగి రావడానికి అయ్యే ఖర్చు కూడా చేర్చబడుతుంది.

D. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.